క్లుప్తంగా

బీజేపీతో ప్రమాదం



సిరికొండ: బీజేపీ ప్రభుత్వ ఫాసిస్టు విధానంతో దేశానికి ప్రమాదం పొంచి ఉందని అఖిల భారత ప్రగతిశీల రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ల రామకృష్ణ అన్నారు. గడ్కోల్‌లో ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి అమరుడైన కామ్రేడ్ రవన్న వర్ధంతి సభ వాల్ పోస్టర్లను సోమవారం ఆయన ఆవిష్కరించారు.

మోపాల్‌లో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మోపాల్ మండల కేంద్రంలో కామ్రేడ్ రవన్న ఏడోవర్థంతి సందర్భంగా ఈ నెల 10న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే కార్యక్రమ వాల్ పోస్టర్లను సోమవారం ప్రజాపంథా జిల్లా నాయకులు సాయాగౌడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, గంగమల్లు, రాజు, చిట్టెన్న, తదితరులున్నారు.

ఉపన్యాస పోటీలు

సుభాష్‌నగర్: నగరంలోని సుభాష్‌నగర్‌లో సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని జన విజ్ఞాన వేదిక (జేవీవీ) ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు మహిళా సాధికారతపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా జేవీవీ రాష్ట్ర నాయకులు వీవీ ప్రసాదరావు మాట్లాడుతూ.. సమానత్వం మన ఇంట్లో నుంచే ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబర్చిన ముగ్గురిని ఎంపిక చేశారు.

జడ్జికి వినతిపత్రం అందజేత



ఖలీల్‌వాడి: నగరంలో రోడ్లపై పశువులను వదిలివేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని సయ్యద్ కై సర్ తెలిపారు. సోమవారం నిజామాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ జడ్జి పద్మావతికి వినతిపత్రం అందజేశారు. రోడ్డు మీద పశువులను విడిచి పెట్టడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని జడ్జి దృష్టికి తీసుకువచ్చారు.

సల్ల పాయల్‌కు అవార్డు



డిచ్‌పల్లి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ గ్రామానికి చెందిన సంగీత ఉపాధ్యాయురాలు కోటగిరికర్ సల్ల పాయల్‌కు బీఆర్ఎస్ పార్టీ విశిష్ట మహిళా పురస్కార్ అవార్డు ప్రకటించింది. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, వరంగల్ మేయర్ గుండు సుధారాణి చేతుల మీదుగా సల్లపాయల్ ఈ అవార్డు అందుకున్నారు. సల్ల పాయల్ ప్రస్తుతం ఆర్మూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సంగీత ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు.

‘న్యాయం చేయండి’



నిజామాబాద్‌నాగారం: వైద్య ఆరోగ్యశాఖలో అటెండర్‌గా విధులు నిర్వర్తించి అకస్మాత్తుగా చనిపోయిన నా భర్తకు సంబంధించి ఉద్యోగం, ఇతర బెనిఫిట్స్ విషయంలో న్యాయం చేయాలని నగరంలోని నాగారంకు చెందిన లక్ష్మీ కోరారు. ఈ మేరకు సోమవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. నాకు మాయమాటలు చెప్పి ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి పోచయ్య బెనిఫిట్స్ ఇవ్వలేదని, 2014 నుంచి ఇప్పటి వరకు అతనే బ్యాంకు నుంచి డబ్బులు డ్రా చేసుకున్నాడని ఆరోపించారు. ఈ విషయంపై విచారించి తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

అన్నసత్రం ప్రారంభం

సిరికొండ: జిల్లాలో సుప్రసిద్ధ శైవక్షేత్రమైన లొంక రామలింగేశ్వరస్వామి ఆలయంలో అన్నసత్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఇక నుంచి ప్రతి సోమవారం అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పూజలు నిర్వహించి అన్నసత్రాన్ని ప్రారంభించారు.

ఘనంగా కాముడి దహనం

- పలు చోట్ల హోలీ వేడుకలు
- ఉత్సాహంగా పాల్గొన్న యువతీయువకులు, పెద్దలు

సాక్షి నెట్‌వర్క్ : నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల పరిధిలో సోమవారం పలు చోట్ల కామ దహనం, హోలీ పండుగ జరుపుకున్నారు. యువతీయువకులు, పెద్దలు, మహిళలు సోమవారం రంగులు చల్లుకుంటూ హోలీని ఉత్సాహంగా జరుపుకున్నారు. పలు గ్రామాల్లో పండుగ సందర్భంగా కుస్తీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు కూడా అందజేశారు.



గంజ్ టవర్ వద్ద కామదహనం చేస్తున్న మార్వాడీలు



డిచ్‌పల్లి తహసీల్‌లో హోలీ ఆడుతున్న బీఆర్ఎస్ నేతలు



గుండారంలో.. చిన్నారులు



సింగంపల్లిలో కుస్తీ పోటీలు



పడకల్‌లో.. చిన్నపిల్లలు



దుబ్బాకలోని శ్రీవిద్య పాఠశాలలో..



రేణుకాదేవి మందిరం న్యాల్‌కల్ రోడ్డు వద్ద..



న్యూహౌసింగ్‌బోర్డు కాలనీలో..



గంజ్‌లో రంగుల పిచికారీ పంపులను కొనుగోలు చేస్తున్న ప్రజలు



చక్కెర, కుడుకలపేర్లను కొనుగోలు చేస్తూ..

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



దుబ్బాకలో కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ధర్పల్లి: కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకొని ప్రజలు చూపు సమస్యలను తొలగించుకోవాలని ఎంపీపీ సారికా హనుమంతు రెడ్డి తెలిపారు. ధర్పల్లి మండలంలోని దుబ్బాక రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. అవసరమైన వారికి కళ్లద్దాలు, మందులను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. సర్పంచ్ వెంకటేష్, ఉప సర్పంచ్ ప్రతాప్ గౌడ్, తదితరులున్నారు.



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు శ్రీను నాయక్

విద్యార్థులకు దంత పరీక్షలు

నిజామాబాద్ సిటీ: డెంటిస్ట్ డే సందర్భంగా నగరంలోని ప్రెసిడెన్సీ పాఠశాలలో సోమవారం ప్రముఖ దంత వైద్యుడు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన 100 మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. దంతాలను కాపాడుకునే విషయంలో పిల్లలకు వైద్యులు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.

శ్మశానవాటికలో సౌకర్యాలు కల్పించండి

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామ శ్మశానవాటికలో సరైన సౌకర్యాలు లేక అంత్యక్రియల సమయంలో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో గ్రామ పంచాయతీ కార్యాలయానికి తరలివచ్చి కార్యదర్శి సునీల్‌ను కలిశారు. అనంతరం అందరు కలిసి శ్మశానవాటిక వద్దకు వెళ్లారు. అక్కడ ఉన్న సమస్యలను కార్యదర్శికి వివరించారు. అంత్యక్రియలు పూర్తి చేసిన తర్వాత స్నానాలు చేద్దామంటే నీళ్ల వసతి లేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. శ్మశానంలో పిచ్చిమొక్కలు, ముళ్లపొదలతో నిండిపోయి వచ్చిన వారు నడవడానికి ఇబ్బందిగా ఉందన్నారు. స్పందించిన కార్యదర్శి సునీల్ మాట్లాడుతూ.. వారం రోజుల్లో శ్మశానవాటికలో నీళ్ల సదుపాయం ఏర్పాటు చేస్తామని, శుభ్రంగా ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు.



కార్యదర్శికి సమస్యలు వివరిస్తున్న యువకులు

వైద్యారోగ్యశాఖలో ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

సుభాష్‌నగర్: వైద్య, ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంలు, ఈసీ ఏఎన్ఎంలు, అర్బన్ హెల్త్‌సెంటర్ ఏఎన్ఎంలు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ - హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాద నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాద నాయక్ మాట్లాడుతూ.. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థ లేకుండా చేస్తానని హామీనిచ్చిన సీఎం కేసీఆర్.. మాయ మాటలతో మోసం చేశారని ఆరోపించారు. చాలీ చాలని జీతాలు చెల్లిస్తూ ఉద్యోగుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటుందని, వెంటనే అందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్, అధ్యక్షుడు శంకర్ గౌడ్, నాయకులు జార్జ్, షాదుల్లా, మురళీ, వేణుగోపాల్, ప్రవీణ్‌రెడ్డి, పుష్ప పాల్గొన్నారు.

సంక్షిప్తం

చలివేంద్రం ప్రారంభం



సిరికొండ: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో చలివేంద్రంను సర్పంచ్ యెన్నం రాజారెడ్డి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కంట్రోలర్ గంగాధర్, గ్రామస్తులు మోహన్, గంగాధర్ పాల్గొన్నారు.

బోరుబావి తవ్వకం పనులు..

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో నాయీ బ్రాహ్మణ సంఘం ఆవరణలో సోమవారం బోరుబావి తవ్వకం పనులను ఎంపీటీసీ సభ్యులు తలారి మరియా సతీష్, గడ్డం గంగారెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నట్ట బోజన్న, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కుంచాల రాజు, నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నర్సరీల పరిశీలన

జక్రాన్‌పల్లి: చాంద్‌మియాబాగ్, పడకల్ గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీలను ఎంపీడీవో లక్ష్మణ్ సోమవారం పరిశీలించారు. నర్సరీలలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సూచించారు. సర్పంచ్‌లు పుప్పాల శ్రీనివాస్, కిషన్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్లు గీత, దేవిసింగ్‌లు ఉన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు సన్మానం



ఖలీల్‌వాడి: మహిళా దినోత్సవం సందర్భంగా ఆర్టీసీ కార్యాలయంలో మహిళా ఉద్యోగులను ఆర్ఎం ఉషాదేవి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ శంకర్, జిల్లా డిపో మేనేజర్, అధికారులు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

సమాచారం..

రేపు నగరంలో విద్యుత్‌కు అంతరాయం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని నిజామాబాద్ టౌన్-2 సబ్ డివిజన్ పరిధిలో బుధవారం మరమ్మతుల్లో భాగంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్-2 ఏడీఈ తోట రాజశేఖర్ తెలిపారు. డి-2 సెక్షన్ పరిధిలోని సరస్వతినగర్, ఖలీల్ వాడి, ఓల్డ్ ఆర్టీవో కార్యాలయం, పోచమ్మ గల్లీ, కపిల హోటల్, ప్రగతి నగర్, డి-3 సెక్షన్ పరిధిలోని లలితామహల్, లలితా మహల్ ఏరియా, తిన్ కామన్ ఏరియా, శ్రద్ధానంద్ గంజ్, నిజమ్ కాలనీ, మార్కెట్, డి-9 సెక్షన్ పరిధిలో సుభాష్‌నగర్, హమాల్‌వాడి, నాందేవ్ వాడ, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, హనుమాన్ టెంపుల్, డి-5 సెక్షన్ పరిధిలో న్యూ హౌసింగ్ బోర్డ్ - గంగాస్థాన్ ఫీడర్, గంగాస్థాన్ ఫేజ్-1, హౌసింగ్ బోర్డ్, 80 ఫీట్ రోడ్డు, తారకరామనగర్, లక్ష్మీ ప్రియనగర్ రోడ్ నెంబర్-2 పరిధి ప్రాంతాల్లో ఉదయం 7.30 గంటల నుంచి 10 వరకు విద్యుత్ ఉండదని వెల్లడించారు.

31న వెజిటబుల్ పాలకవర్గం ఎన్నికలు

నిజామాబాద్ సిటీ: ఈ నెల 31న సాయి వెజిటబుల్ అండ్ ఫ్రూట్స్ గ్రోమర్స్ పాలకవర్గం ఎన్నికలు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు కొండెం సాయిరెడ్డి తెలిపారు. సోమవారం సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీ ఆవరణ సాయి వెజిటబుల్ అండ్ ఫ్రూట్ గ్రోమర్స్ కార్యాలయంలో సాయిరెడ్డి అధ్యక్షతన పాలక వర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాలకవర్గం ఎన్నికలు, సొసైటీలో వాటాదారులుగా కొత్తగా సభ్యులను చేర్చుకోవటం, ఆర్గానిక్ మేళా నిర్వహించటంపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించారు. పాలకవర్గం డైరెక్టర్ల కాల పరిధి ఈ నెల 31తో ముగియనున్నాయి. నూతక పాలకవర్గం ఏర్పాటు కోసం ఎన్నికలు జరిపించేందుకు ఎన్నికల అధికారిగా ఎం రాజారెడ్డిను నియమించినట్లు సాయిరెడ్డి తెలిపారు. ఎన్నికల నామినేషన్ మార్చి 23న ఉదయం 9 గం నుంచి మధ్యాహ్నం 1 వరకు, నామినేషన్ పరిశీలన 2 నుంచి 3 గంట వరకు, నామినేషన్ల ఉపసంహరణ సాయంత్రం 5 గంటలకు, తుది జాబితా 5.10 గంటలకు ఉంటుందన్నారు. 31న ఓటింగ్, లెక్కింపు ఉంటుందని ఆయన వెల్లడించారు.

8న మహిళలకు అథ్లెటిక్స్ పోటీలు

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 8న అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని అథ్లెటిక్స్ నిర్వహించనున్నట్లు కార్యదర్శి రాజాగౌడ్ సోమవారం తెలిపారు. అండర్- 14, 16, 18, 20, 30 విభాగంలో మహిళలకు పరుగు పందెం, షాట్‌పుట్, లాంగ్‌జంప్ ఉంటాయన్నారు. ఉదయం 9 గంటలకు రాజారాం స్టేడియంలోకి పోటీల్లో పాల్గొనే వారు రావాలన్నారు.

ఆవుల అమ్మకంపై కమిషనర్ సీరియస్

- విచారణకు ఆదేశం

సాక్షి ఎఫెక్ట్..

నిజామాబాద్‌నాగారం : సాక్షిలో ప్రచురితమైన ‘ఆవులను అమ్మే శారు’ అనే కథనంపై నిజామా బాద్ మున్సిపల్ కమిషనర్ చిత్ర మిశ్రా సీరియస్‌గా స్పందించారు. నగరంలో ఏ జోన్ పరిధిలో ఎ వరు ఆవులను అమ్మేశారో పూర్తిగా విచారించి నివేదిక ఇ వ్వాలని సీసీ ద్వారా సంబంధిత శానిటేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆరు జోన్ల పరిధిలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లలో ఎవరు ఆవులను అమ్మేశారో కచ్చితంగా తెలియాల్సిందేన్నారు. ఈ విషయంపై అధికారులపై తీవ్రంగా మండిపడ్డట్లు తెలిసింది.

‘పర్యావరణ విద్య’ పరీక్షకు 442 మంది గైర్హాజరు

నిజామాబాద్‌అర్బన్:జిల్లాలో సోమవారం నిర్వ హించిన ‘పర్యావరణ విద్య’ పరీక్షకు 442 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈవో రఘురాజ్ తెలిపారు. జిల్లాలో 116 పరీక్ష కేంద్రాల్లో మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఈ పరీక్షలో రెగ్యులర్ విద్యార్థులు 15,192 మందికి గాను 14,830 మంది, అలాగే ఒకేషనల్ 2,332 మందికి గాను 2,255 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆయన తెలియజేశారు.

అటెన్షన్ ప్లీజ్..

నడిరోడ్డులో ప్రమాదకరంగా గుంత

సిరికొండ: మండలంలోని చిన్నవాల్గోట్ గ్రామ సమీపంలో మండల కేంద్రానికి వెళ్లే దారిలో రోడ్డు మధ్యలో కల్వర్టు ధ్వంసమైంది. ఈ కారణంగా నడి రోడ్డులో ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.



ప్రశ్నించాల్సిన అధికారి పేరు: హైమద్ హుస్సేన్, పీఆర్ ఏఈ

ఫోన్ నంబర్ : 9866827303

అన్యమతస్తుల దుకాణాలు వెంటనే తొలగించండి

సుభాష్‌నగర్: నగరంలోని శంభుని గుడి ఆవరణలో అక్రమంగా ఉన్న అన్యమతస్తుల దుకాణాలు వెంటనే తొలగించాలని, ఆలయ ఆస్తులను పరరక్షించాలని దేవాలయ పరిరక్షణ సమితి ప్రతినిధులు పటేల్ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట హోమం నిర్వహించి నిరసన తెలియజేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలెక్టర్‌తో పాటు దేవాదాయశాఖ అధికారులకు సద్బుద్ధి, ఆలోచనలను కలిగించాలని శివుడిని వేడుకుంటున్నామన్నారు. రెండేళ్లుగా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శంభుని గుడి కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్నామని గుర్తుచేశారు. ఆలయ స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన దుకాణాలను వెంటనే తొలగించాలని అధికారికంగా ఉత్తర్వులు వచ్చినప్పటికీ.. స్థానిక అధికారుల అలసత్వం కారణంగా దుకాణాలను తొలగించలేదని ఆరోపించారు. కార్యక్రమంలో పరిరక్షణ సమితి ప్రతినిధులు పాండు, ద్యాప రవి, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట హోమం నిర్వహించి నిరసన తెలియజేస్తున్న సమితి ప్రతినిధులు

జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

సిరికొండ: జాతీయ స్థాయి హాకీ పోటీలకు తూంపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపికైనట్లు జెడ్పీహెచ్ఎస్ పీఈటీ నాగేష్ సోమవారం తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో జనవరిలో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలుర హాకీ పోటీల్లో ప్రతిభ కనబర్చి విశాల్, లోకేష్‌లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఒడిశాలో జాతీయ స్థాయి పోటీలు జరుగనున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను సర్పంచ్ పల్లె బాలమణి, ఎంపీటీసీ లింగం, ఎస్ఎంసీ చైర్మన్ లావణ్య, హెచ్ఎం సత్యం అభినందించారు.



ఎంపికైన క్రీడాకారులతో సర్పంచ్, టీచర్లు

పాఠశాల వార్షికోత్సవం



నిజామాబాద్ అర్బన్: మహాలక్ష్మీ నగర్ కాలనీలోని సిల్వర్ వింగ్స్ పాఠశాలలో సోమవారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఎన్‌సీసీ(టి) బెటాలియన్ కల్నల్ ఆర్ఎస్ రాథోడ్ నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వార్షికోత్సవ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల యాజమానులు భార్గవ్ భరద్వాజ్, రాహుల్ భరద్వాజ్‌లు పాల్గొన్నారు.

అవినీతిపై విచారణ చేపట్టాలి

సుభాష్‌నగర్: జిల్లా వైద్యాధికారి సుదర్శనంపై వచ్చిన అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, కార్యాలయంలో జరుగుతున్న అవినీతిని ప్రక్షాళన చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నగర కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు గణేష్, అషుర్, మహిపాల్, విఠల్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	57,150	వెండి (కిలో)	68,400
22 క్యారెట్స్	52,678		- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	క్యాప్సికం	30	50
బెండకాయ	50	70	గాజరుగడ్డ	12	25
బీరకాయ	40	60	పచ్చిమిర్చి	25	40
దొండకాయ	25	40	దోసకాయ	10	20
జీర్నిసుకాయ	35	50	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	10	20	గోబిపువ్వు	15	30
పాలకూర	10	20	బీట్‌రూట్	20	40
మెంతికూర	20	40	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	12	24	చిక్కుడుకాయ	30	50
పుదీనా	20	40			- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్-1- బలగం,1.30,7.30
సార్- 4.30,10.20
స్క్రీన్-2- గ్రంథాలయం-1.35
గ్యాంగ్‌లీడర్-4.30
వినరో భాగ్యము విష్ణుకథ-7.20
ఇన్ కార్(తెలుగు)-10.10
స్క్రీన్-3- ఆర్గానిక్ మామ -హైబ్రిడ్ అల్లుడు - ,10.32,4.20,7.40,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1- వినరో భాగ్యము విష్ణుకథ-1.30
యాంటి-మేన్ అండ్ ది వాస్(ఇంగ్లీష్) - 7.20
బలగం-4.30 10.10
స్క్రీన్-2 - సార్-12.50,7.00
-ఆర్గానిక్ మామ -హైబ్రిడ్ అల్లుడు,3.50, 10.00
స్క్రీన్-3- గ్రంథాలయం-2.00
-ఇన్ కార్(తెలుగు)5.05
పఠాన్-హిందీ-7.15
వినరో భాగ్యము విష్ణు కథ- 10.30
స్క్రీన్-4- గ్యాంగ్‌లీడర్-11.50,6.20,9.40
సెల్ఫీ(హిందీ)-3.15

దేవి సార్
నటరాజ్ ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు
లలితామహల్ వాల్తేరు వీరయ్య
శ్రీదేవి మిస్టర్ కింగ్స్
విజయ్ బలగం